హరీశ్‌రావుకు ఆహ్వాన పత్రిక అందజేత

మాజీ మంత్రి హరీశ్‌రావుకు వివాహ ఆహ్వాన పత్రిక అందజేస్తున్న నాయకులు

మర్కూక్, ఫిబ్రవరి 5: మండలంలోని పాములపర్తికి చెందిన ఆర్యవైశ్య సంఘం మండల జనరల్ సెక్రటరీ అర్థం లక్ష్మణ్ కుమారుడి వివాహ పత్రికను బుధవారం హైదరాబాద్‌లో మాజీ మంత్రి హరీశ్‌రావుకు అందజేశారు. వారి వెంట ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మాజీ ఎంపీపీ పాండుగౌడ్, చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

బీఆర్‌ఎస్ విజయమే లక్ష్యంగా పనిచేయాలి

చేర్యాల: ముస్త్యాలలో మాట్లాడుతున్న మేడిశెట్టి శ్రీధర్ తదితరులు

కడవేర్గులో మాట్లాడుతున్న బాల్‌నర్సయ్య

చేర్యాల, ఫిబ్రవరి 5: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా గులాబీ శ్రేణులు పనిచేయాలని క్లస్టర్ ఇన్‌చార్జిలు మేడిశెట్టి శ్రీధర్, ముస్త్యాల నాగేశ్వర్‌రావు, ముస్త్యాల బాల్‌నర్సయ్య, అంకుగారి శ్రీధర్‌రెడ్డి కోరారు. మండలంలోని ముస్త్యాల, తాడూరు, దానంపల్లి, కడవేర్గు గ్రామాల్లో స్థానిక సంస్థల సన్నాహక సమావేశాలు జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీలతో పాటు 420 హామీలను అమలు చేయలేదనే విషయాలను గడగడపకూ ప్రచారం చేయాలన్నారు. బీఆర్‌ఎస్ సర్కారు పాలనలో కేసీఆర్ చేసిన మంచి పనులు, ఇప్పుడు కాంగ్రెస్ సర్కారు ప్రజలకు చేస్తున్న మోసాలను ప్రజలకు వివరిస్తే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ విజయం ఖాయమన్నారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజలు చేస్తున్న మంచి పనులు, ఆయన సొంత దవాఖానలో వైద్య సేవలను సైతం ప్రజలకు వివరించాలన్నారు. చేర్యాల ప్రాంతం గులాబీ పార్టీకి మొదటి నుంచి అండగా ఉంటున్నదని, బీఆర్‌ఎస్ పాలనలో చేర్యాల అభివృద్ధి చెందిందన్నారు. మండల అధ్యక్షుడు అనంతుల మల్లేశం, క్లస్టర్ ఇన్‌చార్జి కమిటీ సభ్యులు మంగోలు చంటి, శివగారి అంజయ్య, మంచాల కొండయ్య, పెడుతల ఎల్లారెడ్డి, బీరెడ్డి ఇన్నారెడ్డి, పచ్చిమడ్ల సిద్ధిరాములు, బూరగోని తిరుపతి, బీరెడ్డి ఇన్నారెడ్డి, తాడెం రంజితాకృష్ణమూర్తి, పచ్చిమడ్ల మానస, మీస పార్వతి, కొంగరి గిరిధర్, ఆకుల రాజేశ్ పాల్గొన్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణశర్మ

అల్లీపూర్‌లో బీఆర్‌ఎస్ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న రాధాకృష్ణశర్మ, సాయిరామ్ తదితరులు

మాచాపూర్‌లో బీఆర్‌ఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

చిన్నకోడూరు, ఫిబ్రవరి 5: అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణశర్మ, మండల సమన్వయకర్త పాల సాయిరామ్, మాజీ ఎంపీపీ కూర మాణిక్య మండిపడ్డారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్ అధ్యక్షతన కిష్టాపూర్, అల్లీపూర్‌లో బీఆర్‌ఎస్ జెండాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ నిర్వహించిన సకలజనుల సర్వేలో 53శాతం బీసీలు ఉంటే నేడు రేవంత్‌రెడ్డి సర్వేలో 42 శాతం చూపించడం దుర్మార్గమన్నారు. కేసీఆర్ పాలనలో రాష్ట్రం బాగుపడుతున్న సమయంలో తెలంగాణ ద్రోహి రేవంత్‌రెడ్డి ప్రజలను నమ్మబలికి సాధ్యంకాని హామీలు నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నాడని, తెలంగాణ రాష్ట్రాన్ని అధోగతి పాలుచేస్తున్నాడని మండిపడ్డారు. రైతులకు రెండు లక్షల పంటరుణమాఫీ కొంతమందికి మాత్రమే చేసి రేవంత్‌రెడ్డి చేతులుదులుపుకున్నాడని గుర్తుచేశారు. రైతులకు రైతు భరోసా ఎక్కడ ఉందని, ఇచ్చిన ఇండ్లు ఎక్కడ ప్రారంభించారని అధికారులను అడిగితే సమాధానం లేదన్నారు. సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు వారి నివాసాలకే పరిమితమయ్యారని, ప్రజల మధ్యకు రావడం లేదన్నారు. ప్రజల బాగోగులు తెలుసుకోవడం లేదని మండిపడ్డారు. ప్రజలకు కనిపిస్తే తరిమే పరిస్థితి ఉందన్నారు. అందుకే ప్రజల ముందు ముఖం చాటేస్తున్నారన్నారు. ఇకనైనా రేవంత్ బుద్ధి తెచ్చుకొని ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, లేకుంటే ప్రజల పక్షాన బీఆర్‌ఎస్ నిలబడి పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పాపయ్య, పీఏసీఎస్ చైర్మన్లు కనకరాజు, సదానందం, జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, ఉమేశ్‌చంద్ర, రవీందర్‌రెడ్డి, మెడికాయల వెంకటేశం, పానమాల రాములు, శ్రీనివాస్, కాముని నగేశ్, కాల్వ ఎల్లయ్య, శ్రీనివాస్, వైకుంఠం, మధుసూదన్‌రెడ్డి, రాజేశంగౌడ్ పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

నారాయణరావుపేట, ఫిబ్రవరి 5: అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని సిద్దిపేట మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు అన్నారు. మండలంలోని మాటిండ్ల, శేఖర్‌రావుపేట గ్రామాల్లో బుధవారం జెండా పండుగ నిర్వహించారు. బీఆర్‌ఎస్ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. అన్నివర్గాలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని, రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఎల్లయ్య, మాజీ ఎంపీపీ బాలకృష్ణ, సీనియర్ నాయకుడు ఎల్లారెడ్డి, మాజీ సర్పంచ్ నారాయణ, గ్రామ శాఖ అధ్యక్షుడు సుమన్, మహిళ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో జెండా పండుగ

సిద్దిపేట, ఫిబ్రవరి 5: కాంగ్రెస్ ప్రభుత్వం అలవికాని హామీలు ఇచ్చిందని సిద్దిపేట రూరల్ మండలం బీఆర్‌ఎస్ అధ్యక్షుడు ఎర్ర యాదయ్య అన్నారు.మండలంలోని సీతారాంపల్లి మాచాపూర్ గ్రామాల్లో పార్టీ సీనియర్ నాయకులు రామచంద్రరావు, ప్రభాకర్‌వర్మ, మేకల వెంకట్‌రెడ్డితో కలిసి ఆయన బీఆర్‌ఎస్ జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చంద్రం, బీఆర్‌ఎస్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు రెడ్డి యాదగిరి, సమన్వయ కర్తలు గంధం రాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నంగునూరు: జేపీ తండాలో బీఆర్‌ఎస్ జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

నంగునూరులో..

నంగునూరు, ఫిబ్రవరి 5: మండలంలోని బద్దిపడగ, దర్గపల్లి, జేపీ తండాల్లో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో జెండా పండుగ నిర్వహించి ఆయా గ్రామాల్లో బీఆర్‌ఎస్ జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల ఇన్‌చార్జి గుండు భూపేశ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అనగోని లింగంగౌడ్, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్‌రెడ్డి, రాష్ట్ర ఆయిల్‌ఫామ్ వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షుడు ఎడ్ల సోమిరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ రాగుల సారయ్య, నాయకులు బద్దిపడగ కిష్టారెడ్డి, వేముల వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

ములుగు, ఫిబ్రవరి 5: టెన్త్‌లో ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి విద్యార్థులకు సూచించారు. బుధవారం మండల పరిధిలోని లక్ష్మక్కపల్లి వీపీజే ఫంక్షన్‌హాల్‌లో శ్రేయోభిలాషి సేవా ట్రస్ట్ సహకారంతో ములుగు, వర్గల్, మర్కూక్ మండలాలకు చెందిన టెన్త్ విద్యార్థులు పది పరీక్షలకు సన్నద్ధమయ్యేందుకు మోటివేషనల్ ప్రేరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈవో ఉదయ భాస్కర్‌రెడ్డి, శ్రేయోభిలాషి సేవా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు విష్ణుజగతి, ప్రధాన కార్యదర్శి మల్లేశం, కోశాధికారి ఆంజనేయులు, సంయుక్త కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, ట్రస్ట్ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలి

నంగునూరు, ఫిబ్రవరి 5: అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని పీఏసీఎస్ చైర్మన్ రమేశ్‌గౌడ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అనగోని లింగంగౌడ్ డిమాండ్ చేశారు. బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, లేని పక్షంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల ఆగ్రహానికి కాంగ్రెస్ గురికాక తప్పదని హెచ్చరించారు. బీఆర్‌ఎస్ మండల సమన్వయకర్త గుండు భూపేశ్, మాజీ ఎంపీపీ శ్రీకాంత్‌రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్లు ఎడ్ల సోమిరెడ్డి, రాగుల సారయ్య పాల్గొన్నారు.

హైకోర్టు తీర్పును అమలు చేయాలి

గజ్వేల్, ఫిబ్రవరి 5: మల్లన్నసాగర్ భూనిర్వాసితుల సమస్యల పరిష్కారానికి హైకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పును అమలు చేయడంలో సీఎం రేవంత్‌రెడ్డి చొరవ తీసుకోవాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బండ్ల స్వామి కోరారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో నివాసం ఉంటున్న ముంపు గ్రామాల బాధితులు సమస్యలతో సతమతమవుతున్నారని, ఇప్పటికీ ప్యాకేజీలు, నష్టపరిహారాలు పూర్తిస్థాయిలో అందలేదన్నారు. మౌలిక వసతుల సమస్యలు అలాగే ఉన్నాయన్నారు.

ప్రభుత్వ విద్య బలోపేతానికి కృషి

గజ్వేల్, ఫిబ్రవరి 5:ప్రభుత్వ విద్య బలోపేతానికి కృషి చేస్తానని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి వై.అశోక్‌కుమార్ అన్నారు. బుధవారం గజ్వేల్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్సీగా అవకాశం కల్పిస్తే ఉపాధ్యాయుల గొంతుకగా పనిచేస్తానన్నారు. సమావేశంలో టీపీటీఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రాజయ్య, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వలి అహ్మద్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు రామచంద్రం, నరేందర్, సత్యనారాయణ, రాజులు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గజ్వేల్‌లో జాబ్ మేళా

గజ్వేల్, ఫిబ్రవరి 5: గజ్వేల్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం నిర్వహించిన జాబ్‌మేళాకు విశేష స్పందన లభించిందని ఆ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశం తెలిపారు. టాస్క్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్‌మేళాలో సదాశివపేటకు ఎవరెస్టు ఆర్గానిక్ లిమిటెడ్ వారు 100 మంది విద్యార్థులు పాల్గొనగా 25 మంది సంస్థలో ఉద్యోగాలకు ఎంపికైనట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎవరెస్టు ఆర్గానిక్ లిమిటెడ్ జీఎం రాజశేఖర్, హెచ్‌ఆర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

గుండెపోటుతో పీఈటీ మృతి

దుబ్బాక, ఫిబ్రవరి 5: దుబ్బాక మున్సిపల్ పరిధిలోని దుంపలపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు (పీఈటీ) పాశికంటి అశోక్‌కుమార్ బుధవారం ఉదయం గుండెపోటుతో మృతిచెందాడు. ఉపాధ్యాయుడి మృతి పాఠశాలలోని విద్యార్థులు, తోటి ఉపాధ్యాయులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి సంతాపం వ్యక్తం చేశారు.

గులాబీజెండా ఎగురవేయాలి

జాలపల్లి సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

మద్దూరు(ధూళిమిట్ట), ఫిబ్రవరి 5: స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేయాలని బీఆర్‌ఎస్ ధూళిమిట్ట మండల అధ్యక్షుడు మంద యాదగిరి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం ధూళిమిట్ట మండలంలోని జాలపల్లి, లింగాపూర్ గ్రామాల్లో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు బీఆర్‌ఎస్ ఎన్నికల సన్నాహక సమావేశాలు ఏర్పాటు చేశారు. ఈ సమావేశాలకు క్లస్టర్ ఇన్‌చార్జిలు అంకుగారి శ్రీధర్‌రెడ్డి, పచ్చిమడ్ల సిద్ధిరాములు హాజరై బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలకు స్థానిక సంస్థల ఎన్నికలపై దిశానిర్దేశం చేశారు. సమావేశంలో మాజీ జడ్పీటీసీ నాచగోని పద్మావెంకట్‌గౌడ్, మాజీ సర్పంచ్‌లు చొప్పరి వరలక్ష్మీసాగర్, ముక్క కనకయ్య, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షులు నాగులపల్లి కుమార్, సరికొండ రాంరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ రాగుల సంపత్, నాయకులు కోరండ్ల వెంకటేశ్, నాగులపల్లి చంద్రిబాలయ్య పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేస్తున్న చంద్రమోహన్‌రెడ్డి

గజ్వేల్, ఫిబ్రవరి 5: మండలంలోని శ్రీగిరిపల్లికి చెందిన గుర్రల స్రవంతికి రూ.40వేల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కును బుధవారం సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు చెరుకు చంద్రమోహన్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో ప్రైవేట్ దవాఖానలో చికిత్స చేయించుకొని సాయం కోసం సీఎంఆర్‌ఎఫ్‌కు దరఖాస్తు చేసుకుంటే తెలంగాణ తొలి సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు సహకారంతో వచ్చిన చెక్కును అందజేశామన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు సత్యనారాయణ, పొట్ట యాదగిరి, కనకరాజు, దాస్, గణేశ్, బాబు, మహేశ్ పాల్గొన్నారు.

బాల్య వివాహాలు, చట్టాలపై అవగాహన

పెద్దకోడూరులో మాట్లాడుతున్న స్వాతిరెడ్డి

చిన్నకోడూరు, ఫిబ్రవరి 5: కట్న తీసుకోవడం ఎంత తప్పో ఇవ్వడం కూడా అంతే తప్పని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ స్వాతిరెడ్డి అన్నారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి రమాదేవి ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని పెద్దకోడూరు ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల, హాస్టల్‌ను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 ఏండ్లు వచ్చేవరకు ఎవరూ పెండ్లి చేసుకోవద్దన్నారు. బాల్య వివాహాలు, వరకట్నం చట్టాలు, బాలల చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్నేహలత, రూరల్ సీఐ శ్రీనివాస్, ఎస్సై బాలకిషన్ పాల్గొన్నారు.

ఫ్రీజర్ అందజేత

మల్లయ్యను సన్మానిస్తున్న కొత్తదొమ్మాట గ్రామస్తులు

చేర్యాల, ఫిబ్రవరి 5: మండలంలోని కొత్తదొమ్మాట గ్రామానికి చెందిన పర్వత మల్లయ్య ఆయన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం రూ.70వేల విలువైన డెడ్‌బాడీ ఫ్రీజర్‌ను బుధవారం గ్రామ పంచాయతీకి అందించారు. ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ తన సొంత గ్రామానికి తనవంతుగా సేవ చేయాలనే లక్ష్యంతో సామాజిక సేవ ప్రారంభించినట్లు తెలిపారు. భవిష్యత్‌లో మరిన్ని అభివృద్ధి పనులకు విరాళాలు అందజేస్తానని తెలిపారు. గ్రామస్తులు మల్లయ్యకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

వారసత్వ ఉద్యోగాలు ఇవ్వాలి

నిరసన తెలుపుతున్న వీఆర్‌ఏలు

గజ్వేల్, ఫిబ్రవరి 5: జీవో నెంబర్ 81,85 ప్రకారం ప్రభుత్వం వీఆర్‌ఏల వారసులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆర్డీవో కార్యాలయం ఎదుట బుధవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వీఆర్‌ఏల సంఘం నాయకులు నీరుడి శ్రీనివాస్, మ్యాకల లక్ష్మణ్, నర్సింహులు, చందు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మిగిలిన 3797 మందికి వెంటనే వారసత్వ ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. తమ సమస్యలను రెవెన్యూశాఖ మంత్రికి చెప్పుకుందామని హైదరాబాద్ వెళ్తే అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో వీఆర్‌ఏలు సుందర్, భిక్షపతి, ఐలయ్య, లక్ష్మీనర్సయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

కొమురవెల్లి, ఫిబ్రవరి 5: సైబర్ నేరాల పై అప్రమత్తంగా ఉండాలని కొమురవెల్లి ఎస్సై రాజు సూచించారు. జాగ్రూక్త దివాస్ సందర్భంగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులకు, పలు శాఖల అధికారులకు సైబర్ నేరాలపై ఆయ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆన్‌లైన్‌లో యాప్ ద్వారా లోన్స్ తీసుకోవద్దన్నారు. బ్యాంకు లావాదేవిల గురించి ఇతరులకు చెప్పవద్దన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

మండల కేంద్రంలోని రైతు వేదికలోఎంపీడీవో శ్రీనివాసవర్మ అధ్యక్షతన పరిసరాల పరిశుభ్రతపై, ప్లాస్టిక్ వినియోగం, తడి, పొడి చెత్తపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కొమురవెల్లి పంచాయతీ కార్యదర్శి హరిప్రసాద్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సిద్దిపేటలో...

సిద్దిపేట అర్బన్, ఫిబ్రవరి 5: సైబర్ నేరాల పై అప్రమత్తంగా ఉండాలని సిద్దిపేట సైబర్ క్రైమ్ ఏసీపీ శ్రీనివాస్, త్రీ టౌన్ సీఐ విద్యాసాగర్ అన్నారు. బుధవారం సిద్దిపేట పట్టణ శివారులోని నాగులబండ వద్ద గల ఐటీ టవర్ ఉద్యోగులకు సైబర్ జాగృకత దివాస్‌లో భాగంగా ఆర్థిక నేరాలు, ఆర్థికేతర నేరాలపై అవగాహన కల్పించారు.

మద్దూరులో...

మద్దూరు(ధూళిమిట్ట), ఫిబ్రవరి 5: సైబర్ నేరాల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మద్దూరు ఎస్సై షేక్ మహబూబ్ అన్నారు. మద్దూరులోని మోడల్ స్కూల్‌లో సైబర్ మోసాలపై విద్యార్థులకు పోలీసులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జాతర ఏర్పాట్లపై సమీక్ష

జాతర పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న అధికారులు

హుస్నాబాద్‌రూరల్, ఫిబ్రవరి 5: మండలంలోని పొట్లపల్లి స్వయంభూ రాజేశ్వరస్వామి క్షేత్రంలో మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించే జాతర ఏర్పాట్లపై బుధవారం ఆలయ ఆవరణలో ఆర్డీవో రామ్మూర్తి పలు శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జాతర వాల్ పోస్టర్‌ను ఆర్డీవో ఇతర అధికారులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏసీపీ సతీశ్, ఈవో కిషన్‌రావు, ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి, సీఐ శ్రీనివాస్, తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, ఇతర శాఖల అధికారులు, ఆలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

సంప్రదాయ వంటకాల ప్రదర్శన

ప్రదర్శనలో గుడాల వంటకాలు

హుస్నాబాద్, ఫిబ్రవరి 5: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం తెలంగాణ పోషకాల గనులు గుడాలు– గింజ ధాన్యాల సంప్రదాయ వంటకాల ప్రదర్శన ఆకట్టుకున్నది. ఈ సందర్భంగా పలు రకాలైన గింజ ధాన్యాలతో తయారు చేసిన వంటకాలను విద్యార్థులు ప్రదర్శించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ విజయగిరి భిక్షపతి మాట్లాడుతూ నేటి యువత పిజ్జాలు, బర్గర్లు, కూల్‌డ్రింక్స్, ఫాస్ట్‌ఫుడ్స్‌లాంటి పోషక విలువలు లేని ఆహారాన్ని తీసుకుంటూ అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. పలు రకాల గింజ ధాన్యాలను ఉడకబెట్టి చేసే గుడాలు తెలంగాణ సంస్కృతిలో భాగమని, పూర్వీకులు ఈ ఆహారాన్ని తీసుకొని ఎంతో ఆరోగ్యంగా ఉండేవారన్నారు. మధుమేహం, హైబీపీ, రక్తహీనత, విటమిన్ల లోపం లాంటి వ్యాధులను నివారించేందుకు ఈ గుడాలు ఉపకరిస్తాయని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ నయానాదేవి, కుమారస్వామి, బాలరాజు, చంద్రమౌళి, అనిల్, సబీఫాతిమా, సుధా మాధురి, విజయ, అనిత, రాజ్యలక్ష్మి, రమేశ్, శ్రీనివాస్, పరశురామ్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలి

హుస్నాబాద్‌టౌన్, ఫిబ్రవరి 5: హుస్నాబాద్ పట్టణాన్ని స్వచ్ఛ పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్‌గౌడ్ కోరారు. బుధవారం పట్టణంలోని డంప్ యార్డు, సేంద్రియ ఎరువు తయారీ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెత్తను ఇంటి వద్దనే వేరు చేసి వాహనాలకు ఇవ్వాలని లేని పక్షంలో తీసుకోవద్దని డ్రైవర్లకు సూచించారు. తడి చెత్తను ఇండ్లలో సేంద్రియ ఎరువుగా తయారు చేసుకొని మొక్కలకు వేయాలన్నారు. కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఇంజినీర్ రవికుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేస్తున్న రాజేందర్‌రెడ్డి

కొమురవెల్లి, ఫిబ్రవరి 5: మండలంలోని గురువన్నపేటకు చెందిన వర్గంటి సత్తమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతిచెందింది. బుధవారం బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు, బీఆర్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్‌రెడ్డి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించడంతో పాటు రూ. 5వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో గురువయ్యగౌడ్, సోషల్ మీడియా మండల కన్వీనర్ రమేశ్‌గౌడ్, మకిలి కనకయ్య, పచ్చిమడ్ల స్వామిగౌడ్, ఫొటో రమేశ్, మకిలి నవీన్, మధ్యబోయిన సాయి, పవన్ పాల్గొన్నారు.

రైతులకు గడ్డి విత్తనాలు పంపిణీ

అక్కన్నపేట, ఫిబ్రవరి 5: మండలంలోని పలు తండాల్లో లోడీ సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో బుధవారం మానోస్–యూనిదాస్ సహకారంతో రైతులకు గడ్డి విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు కోఆర్డినేటర్ బాలశౌరి మాట్లాడుతూ పొలాల్లో గడ్డి విత్తనాలు వేసుకోవడం వల్ల పాల ఉత్పత్తిని పెంచుకోవచ్చని రైతులకు సూచించారు. వ్యవసాయంతో పాటు అదనపు ఆదాయం కోసం పాడి పరిశ్రమను అభివృద్ధి చేసుకోవాలన్నారు. మండల ఫీల్డ్ కోఆర్డినేటర్ సత్యనారాయణ, రవీందర్, భూక్యా బిచ్చు, తిరుమల, రమేశ్ పాల్గొన్నారు.

సృజనాత్మకశక్తిగా ఎదగాలి

సిద్దిపేట టౌన్, ఫిబ్రవరి 5: యువత సృజనాత్మక శక్తిగా ఎదగాలని సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సునీత పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఆవిష్కరణ సెల్ ఆధ్వర్యంలో యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ సదస్సు బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. యువ ఆవిష్కరణల అవగాహన సదస్సు మూడు దశల్లో ఉంటుందన్నారు. వైఎఫ్‌ఎస్‌ఐ కో ఆర్డినేటర్ డాక్టర్ అంజని,అధ్యాపకులు గోపాల సుదర్శనం, ఉమామహేశ్వరి, లీలావతి, బాలకిషన్, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిస్థితి విషమించి యువకుడి మృతి

గజ్వేల్, ఫిబ్రవరి 5: పరిస్థితి విషమించి యువకుడు మృతి చెందిన సంఘటన పట్టణంలో చోటుచేసుకుంది. సీఐ సైదా తెలిపిన వివరాల ప్రకారం గజ్వేల్ పట్టణానికి చెందిన నాయిని శ్యామ్(39) రెండు రోజుల క్రితం కారులో హైదరాబాద్ వెళ్తుండగా ప్రమాదవశాత్తు కారు లింగరాజ్‌పేట సమీపంలో అదుపుతప్పి కిందికి దూసుకెళ్లి చెట్టుకు ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతన్ని చికిత్స కోసం గజ్వేల్ దవాఖానకు తరలించగా అక్కడి వైద్యులు మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలించగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతిచెందాడు. మృతుడి భార్య రెడ్డిప్రియా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సైదా తెలిపారు.

తీన్మార్ మల్లన్నపై చర్యలు తీసుకోవాలి

సిద్దిపేట: అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న రెడ్డి సంఘాల ఐక్యవేదిక నాయకులు

రాయపోల్: తీన్మార్ మల్లన్నపై పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న రెడ్డి సంఘం నాయకులు

సిద్దిపేట, ఫిబ్రవరి 5: ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై చర్యలు తీసుకోవాలని సిద్దిపేట రెడ్డి సంఘాల ఐక్య వేదిక నాయకులు మల్లికార్జున్‌రెడ్డి, రామలింగారెడ్డి, అర్చనారెడ్డి డిమాండ్ చేశారు. సిద్దిపేటలోని అంబేద్కర్ విగ్రహానికి రెడ్డి సంఘాల ఐక్య వేదిక నాయకులు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సభా వేదిక ద్వారా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న రెడ్డిలపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రెడ్డి సంఘాల పాల్గొన్నారు.

సిద్దిపేట వన్‌టౌన్‌లో ...

ఎమ్మెల్సీ చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న రెడ్డి కులాన్ని అవమానపర్చే విధంగా మాట్లాడిన తీన్మార్ మల్లన్నపై చర్యలు తీసుకోవాలని రెడ్డి జేఏసీ నాయకులు మల్లారెడ్డి, బుచ్చిరెడ్డి డిమాండ్ చేశారు. మల్లన్నపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతూ సిద్దిపేట వన్ టౌన్‌లో రెడ్డి జేఏసీ నాయకులు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో రెడ్డి జేఏసీ, కాంగ్రెస్ నాయకులు సదాశివరెడ్డి, మంద పాండు, రాజిరెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై ఫిర్యాదు

మర్కూక్, ఫిబ్రవరి 5: కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న రెడ్డి సామాజికవర్గంపై అనుచిత వ్యాఖ్యలు చేయడంపై మర్కూక్ రెడ్డి జేఏసీ ఆగ్రహం వ్యక్తం చేసింది. బుధవారం మర్కూక్ రెడ్డి సంఘం అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో మర్కూక్ పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాధవీరాజిరెడ్డి, వెంకట్‌రెడ్డి, బాలకృష్ణారెడ్డి, లక్ష్మారెడ్డి, సాయినాథ్‌రెడ్డి,కిశోర్‌రెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, సాకేత్‌రెడ్డి, ఎంబారెడ్డి పాల్గొన్నారు.

రాయపోల్‌లో...

రాయపోల్, ఫిబ్రవరి 5: రెడ్డి సమాజంపై అసభ్యకరంగా మాట్లాడిన తీన్మార్ మల్లన్నపై కేసు నమోదు చేయాలని దౌల్తాబాద్ పీఎస్‌లో రెడ్డి సంఘం నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షుడు రామచంద్రారెడ్డి, మండల అధ్యక్షుడు కృష్టారెడ్డి, ప్రధాన కార్యదర్శి నారెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మండల యూత్ నాయకులు నర్సింహారెడ్డి, బుచ్చిరెడ్డి, నాయకులు నర్సింహారెడ్డి, రాంరెడ్డి, నాగిరెడ్డి, భిక్షపతిరెడ్డి, అంజిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, కొండల్‌రెడ్డి పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు అనుకూలం

మద్దూరు(ధూళిమిట్ట), ఫిబ్రవరి 5: కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉందని సీఐటీయూ మద్దూరు మండల కార్యదర్శి ఎండీ షఫీక్ అహ్మద్, రైతు సంఘం మండల అధ్యక్షుడు బేజాడి మల్లారెడ్డి విమర్శించారు. బుధవారం మద్దూరులో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడా రు. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం తెలంగాణకు ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. . కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు చేయాలన్నారు. నాయకులు నారదాసు కనకయ్య, జక్కుల ఎల్లయ్య, నరేశ్, రమేశ్, బాలరాజు, స్వామి పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా నిరసన

కొమురవెల్లి, ఫిబ్రవరి 5 : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్లకు అనుకూలంగా ఉందని, విభజన హామీ ప్రకారం తెలం గాణకు ప్రత్యేక నిధులు కేటాయించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి అన్నారు. బుధవారం కొమురవెల్లిలో సీపీఎం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు మొండిచెయ్యి చూపించారన్నారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తాడూరి రవీందర్, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి అత్తిని శారద, నాయకులు బి. కృష్ణారెడ్డి, బక్కెల్లి బాలకిషన్, తాడూరి భరత్ కుమార్, మేకల కృపాకర్, ఆరుట్ల రవీందర్, తాడూరి నరేశ్, కర్రోళ్ల ఎల్లయ్య, కానుగుల రాజు, దయానంద్ పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా తాడెం ఉమ భర్త: బైరయ్య & తాడెం పవన్‌కుమార్ తండ్రి: బైరయ్య ఇద్దరి నివాసం: ఇందిరానగర్, సిద్దిపేట టౌన్ & జిల్లా గార్లు పోతనాక లక్ష్మణ్ S/o. రాంచందర్ R/o. NGO's కాలనీ, ప్రశాంత్‌నగర్, సిద్దిపేట గారి నుండి సిద్దిపేట టౌన్‌లోని ప్రశాంత్‌నగర్‌లో సర్వేనెం. 1936, ప్లాటు నెం.247, విస్తీర్ణం: 150 చ.గ.లలో నూతనంగా నిర్మిస్తున్న గృహమును ఖరీదు చేయుటకు లోను నిమిత్తము INDUSIND BANK LTD సిద్దిపేట బ్రాంచ్ గారిని సంప్రదించినారు. లోగడ అమ్మకం దారుడు ఇట్టి ఇంటి ప్లాటును మాడం రాజు రమాచారి@రామా చార్యులు S/o. నర్సింహా చార్యులు @ వెంకట నర్సింహాచారి R/o. సిరిసిల్ల గారి నుండి రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు నెం. 833/2023 ద్వారా ఖరీదు చేసినారు. ఇట్టి డాక్యుమెంటు యొక్క ఒరిజినల్ లింకు డాక్యుమెంట్లు రిజిస్టర్డ్ సేల్‌డీడ్ నెం.1594/1995, రిజిస్టర్డ్ అగ్రిమెంట్ ఆఫ్ సేల్ కం GPA డీడ్ నెం. 2872/2002 గలవి పోయినవని అమ్మకం దారుడు తెలిపినారు. కావున ఇట్టి డాక్యుమెంట్ల పై , పై ప్రాపర్టీ పై ఎవరికైనా అభ్యంతరాలు ఉన్నచో (7) రోజులలో వ్రాత పూర్వక ఆధారాలతో క్రింది వారికి తెలుపగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి సదరు లోను మంజూరు విషయంలో ఇండసింద్ బ్యాంక్ లి॥ సిద్దిపేట బ్రాంచ్ వారు ప్రొసీడుకాగలరు.

ఇట్లు: సం/- సాన చంద్రమోహన్, అడ్వకేట్ TS/138/1995
ఫ్లాట్ నెం. 303, శ్రీ సాయి ఎవెన్యూ, ముకరంపుర, కరీంనగర్. సెల్: 9666077777 / 91414 99999